

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## నేడు గోనుపల్లి గ్రామంలో పల్లె వీక్షణ

**- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, మే 20, ప్రభాతవార్త** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వినూత్నంగా చేపట్టిన పల్లె వీక్షణ కార్యక్రమం నేడు (గురువారం) రాపూరు మండలం గోనుపల్లి గ్రామంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోనుపల్లి గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలిస్తారు. స్వచ్ఛ పల్లె కేంద్రం సందర్శన, అంగన్‌వాడీ కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు సేవ కేంద్రం సందర్శించి ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరాతీస్తారు. చెత్త సేకరణపై గృహాల వద్ద ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారు. జల్ జీవన్ మిషన్ ఓహెచ్ఆర్ ట్యాంక్ ను పరిశీలిస్తారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామ ప్రజలతో కలెక్టర్ నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.

## ప్రమాద బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం - ఎమ్మెల్యే



**వింజమూరు, మే20, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన ఆత్మకూరు చిన్నయ్య కుటుంబాన్ని క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు బుధవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వం అందజేసిన పరిహారపు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఉదయగిరి నియోజకవర్గం పలువురు ప్రాణాలు కోల్పోగా మరికొందరు తీవ్రంగా గాయపడ్డారని వారిని ఆదుకునేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ బస్సు ప్రమాదంలో గాయపడిన 11 మందికి రెండు లక్షల రూపాయలు చొప్పున చెక్కులను అందిస్తున్నామన్నారు. అలాగే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సభ్యులకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చెక్కును అందించడం జరిగిందన్నారు. స్థానిక బొమ్మరాజు చెరువులో సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్‌లతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ కుటుంబానికి ఇంటి నిర్మాణం కోసం స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేయిస్తామని అదే విధంగా మీ పిల్లల చదువును కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందిస్మాని అర్హత కలిగిన పిల్లలు ఉంటే ఉద్యోగ వసతి కల్పిస్తామని తెలిపారు. మీ కష్టాలకు మేమెప్పుడూ అండగా ఉంటామని ఏ సమయంలోనైనా ఎలాంటి ఇబ్బంది కలిగిన నా దృష్టికి తేవచ్చని వెంటనే మీ కష్టం మా కష్టంగా భావిస్తామని ఆయన తెలిపారు. ఎల్లప్పుడూ మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా నేను అండగా ఉంటానని ఆయన వారికి ధైర్యాన్ని కలుగజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, పూసల వెంగప్ప నాయుడు, గువ్వల కృష్ణారెడ్డి, కే.కొండలరావు, కే.నాగిరెడ్డి, తెలుగుదేశం పార్టీ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## అధ్వానంగా ప్రయాణికుల వసతి గృహం

**: పట్టించుకోని అధికారులు**



**విడవలూరు, మే 20 ప్రభాతవార్త :** మండలం, ముదివర్తి పంచాయితీ పరిధిలోని గాంధీ గిరిజన కాలనీ వద్ద ఉన్న ప్రయాణికుల వసతి గృహం ప్రస్తుతం శిథిలావస్థకు చేరి, కంపచెట్లతో నిండిపోయి దర్శనమిస్తోంది. ఒకప్పుడు ప్రయాణికుల కోసం నిర్మించిన ఈ భవనం, నేడు అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది.

**నిర్లక్ష్యంపు నీడలో** ఈ ప్రాంతం మీదుగా నిత్యం అనేకమంది అధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే, రోడ్డు పక్కనే ఉన్న ఈ భవనం పాడైపోయి, చెత్తాచెదారంతో, ముళ్లపొదలతో అడవిని తలపిస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించడంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రశ్నార్థకమైన తీరు** నిధులు దుర్వినియోగమయ్యాయా లేక అధికారుల నిర్లక్ష్యంమా? అనే అనుమానాలు స్థానికులలో వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత కలిగిన వారు, ఈ విధంగా భవనం పాడవుతున్నా చూసీచూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల స్పందన ఆశిస్తున్న ప్రజలు** సంబంధిత శాఖాధికారులు వెంటనే స్పందించి, శిథిలావస్థలో ఉన్న ఈ వసతి గృహాన్ని పరిశీలించాలని, కనీసం మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

## జిల్లాస్థాయి శాప్‌లీగ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు



**నెల్లూరు,మే20 ప్రభాతవార్త-విద్య** శాప్ లీగ్ 2026లో భాగంగా బుధవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలను నిర్వహించారు. ఈ పోటీల్లో ముఖ్యఅతిధిగా జిల్లా క్రీడాధికారి ఎస్‌కే.జసీం పాల్గొని ప్రారంభించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనపరిచిన బాల బాలికలకు త్వరలో ఏలూరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అండర్17, అండర్20 వ యస్స విభాగాల్లో బాలబాలికలకు పోటీలను నిర్వహించారు. వ్యాయామవిద్య ఉపాధ్యాయులు, క్రీడాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి



**నెల్లూరు అగ్రికల్చర్, మే 20, ప్రభాతవార్త** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని నెల్లూరులోని ఇందిరా భవన్‌లో గురువారం ఉదయం 10.30గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేయాలని కోరారు.

## ఆర్మూర్ ఇటుక బట్టీల చెర నుంచి 314మంది కూలీలకు విముక్తి

**జిల్లా అధికారుల చొరవతో స్వగ్రామాలకు చేరిక**



**కావలి, మే 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా, అర్మూర్ పరిధిలోని ఇటుక బట్టీలలో నరకయాతన అనుభవిస్తున్న నెల్లూరు జిలాలకు చెందిన 314మంది యానాది కూలీలకు ఎట్టకేలకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి లభించింది. అధికారుల సంయుక్త ఆపరేషన్‌తో బుధవారం వారిని అర్మూర్ నుంచి సురక్షితంగా కావలి మండలం తుమ్మలపెంట గురుకుల పాఠశాల వద్దకు తరలించారు. ఈ పాఠశాల వరకు చేరుకొన్న కూలీలను జిల్లా జడ్జి సమక్షంలో పోలీస్, రెవెన్యూ, కార్మికశాఖల అధికారులు కలసి సమగ్ర విచారణ జరిపారు. ఈ సందర్భంగా కూలీలు తాము అనుభవించిన చేదు అనుభవాలను చెపుతూ కన్నీరుమున్నీరయ్యారు. తాము అనారోగ్యంతో భాదపడుతున్నా గర్భవతులు, బాలింతలని కూడా చూడకుండా ఇటుక బట్టీల యజమానులు కనికరం లేకుండా వెచ్చిచాకిరి చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు బాదితులు చెప్పిన వివరాలన్నీ క్షుణ్ణంగా సేకరించి ప్రాథమిక సాయం అందించిన అనంతరం వారిని స్వగ్రామాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. విముక్తి పొందిన ఈ కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం పునరావాసం త్వరితగతిన అందేలా కృషి చేస్తామని జిల్లా జడ్జి అధికారులు హామీ ఇచ్చారు. ఇంకా అక్కడ చిక్కుకున్న కూలీలను కూడా వీలైనంత త్వరలో సురక్షితంగా రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్జీలు, న్యాయవాదులు, జిల్లా అధికారులు,. కావలి డివిజన్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ 2.0 అమలులో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు

**- జాతీయ సదస్సులో ఏపీ వినూత్న కార్యక్రమాలను వివరించిన మంత్రి నారాయణ**

**- డంపింగ్ యార్డు రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- మంత్రి నారాయణ**



**నెల్లూరు, మే20, ప్రభాతవార్త – వైద్యం** స్వచ్ఛ భారత్ 2.0 కార్యక్రమాల అమలు, పట్టణ పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణలో రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలపై న్యూఢిల్లీలో జాతీయ స్థాయిలో నిర్వహించిన సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఈ సదస్సుకు హాజరై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కీలక కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులకు వివరించారు. ఈ సదస్సులో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్, వివిధ రాష్ట్రాల మున్సిపల్ శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు, పట్టణాభివృద్ధి నిపుణులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ తరుపున పురపాలక శాఖ డైరక్టర్ సంపత్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ అనిల్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. సదస్సులో మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో స్వచ్ఛ భారత్ 2.20 కార్యక్రమాలను కేవలం ప్రభుత్వ కార్యక్రమాలుగా కాకుండా ప్రజా ఉద్యమాలుగా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న సమగ్ర విధానాన్ని మంత్రి వివరించారు. ఇంటింటి చెత్త సేకరణ, చెత్త వేరు చేయడం, శాస్త్రీయ విధానాల్లో వ్యర్థాల శుద్ధి, పునర్వినియోగ ప్రక్రియలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పరిశుభ్రత ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని డంపింగ్‌యార్డు రహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. ఈ దిశగా వివిధ ప్రాంతాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. వ్యర్థాలను శక్తిగా మార్చడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఉత్పత్తికి కూడా ఉపయోగపడే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, యువత, మహిళా సంఘాలు కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం కట్టుదిట్టంగా పని చేస్తోందన్నారు. స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని , ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని మంత్రి నారాయణ సదస్సులో పేర్కొన్నారు.

**కేంద్ర మంత్రి ఖట్టర్‌తో మంత్రి నారాయణ భేటీ :** కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఢిల్లీలో మంత్రి నారాయన భేటీ అయ్యారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. విశాఖ మెట్రో రైలుమార్గంలో 13 కి.మీ మేర డబుల్ డెక్కర్ లైన్ ఏర్పాటు చేసేలా రైట్స్ సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనుమతులు జారీ చేసి త్వరగా ప్రాజెక్టులు ప్రారంభం అయ్యేలా చూడాలని ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ పాలనలో దళితులపై ఆకృత్యాలు-ఎమ్మెల్యే



**వింజమూరు, మే 20, ప్రభాతవార్త** దళితుల సంక్షేమం పట్ల తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని దళిత కుటుంబాలకు ఎలాంటి ఇబ్బంది కలిగించిన సహించబోమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక టీడీపీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన దళిత కుటుంబాల సంక్షేమంపై కార్యక్రమంలో నియోజకవర్గ దళిత నాయకులతో కలిస మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దారుణాలు జరిగాయన్నారు. ఆ ప్రభుత్వ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని సుమారు 220 మంది పైగా హత్యలు 637 మందిపై అత్యాచారాలు జరిగాయని వేలాది మంది దళితులపై దాడులు దళిత భూములను బలవంతంగా లాక్కున్నారని ఇలా చెప్పుకుంటూ పోతే ఒక పెద్ద చరిత్ర ఉందన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 33 వేల కోట్లు దారి మళ్లించాలని దళితులు హక్కుగా రావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారని విమర్శించారు. అలాగే కల్తీ మద్యం తాగి ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో ప్రతి పంచాయతీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీకాలనీ యందు నేతలు తిరిగి గత ప్రభుత్వంలో దళితుల పట్ల జరిగిన ఆకృత్యాలను గురించి వివరించాలన్నారు. గత ముఖ్యమంత్రి దళితుల పట్ల జరిగిన దారుణ ఆకృత్యాలకు పాల్పడిన వారి పట్ల చర్యలు తీసుకోపోగా సంబరాలు చేపట్టడం గర్హనీయమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కూడా పూర్తి కాలేదని కుటుంబ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులను సాధించే దిశగా నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రధానమంత్రి సహకారంతో రాష్ట్రానికి వీలైనంత అభివృద్ధి దిశగా నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. తిరుపతి, విశాఖ అనంతపురంతో పాటు నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గం కూడా అన్ని విధాల అభివృద్ధి చేయాలని సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే సోమశిల ఉత్తర కాలువను పూర్తి చేసుకుని నియోజకవర్గంలో కొన్ని మండలాలకు తాగునీరు సాగునీరు తీసుకురావడం జరుగుతుందన్నారు. అలాగే వెలిగండ్ల అయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అనేక విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. సెంట్రల్ టూరిజం ద్వారా ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని సంకల్పంతో ఉన్నట్టు ఆయన తెలిపారు. అలాగే దుత్తలూరు మండలంలో ఏర్పాటు కానున్న రెండు పరిశ్రమలు, దానికి అనుబంధ పరిశ్రమలు రానున్నాయని తద్వారా నియోజకవర్గంలోని అనేక ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు. నేషనల్ హైవే ద్వారా రోడ్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. వింజమూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసే అవకాశం ఉందని త్వరలో మున్సిపాలిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, ఎంపీపీ వనిపెంట హైమావతి, టీడీపీ పార్లమెంట్ ఎస్సీ సెల్ నాయకులు చీదర్ల మల్లిఖార్జున మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, మాజీ కన్వీనర్‌గొంగటి రఘునాథరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, జిల్లా సొసైటీ మాజీ డైరక్టర్ యారవ కృష్ణయ్య, కలిగిరి మండల కన్వీనర్ పూసల వెంగప్ప నాయుడు, గువ్వల కృష్ణారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, చీకుర్తి రవీంద్రబాబు, దొరస్వామి నాయుడు, వై.రమణారెడ్డి, శ్రీ మాల్యాద్రి నాయుడు, వై.శ్రీనివాస్ నాయుడు, భోజనపు ఆనంద్, బోట్ల గుంట హరిబాబు, ఎమ్మెస్ నాయుడు, కొప్పులు కొండలరావు, దుద్దిగుంట శ్రీనివాస్‌రెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ వంతెన నిర్మాణానికి అనుమతులు ఇవ్వరాదు



**కోవూరు, మే 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం చౌటపాలెం రైల్వే గేటు వద్ద భూగర్భ వంతెన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయరాదని, ఆ ఆప్రాంతంలో ఉన్న రైతులు బుధవారం డిప్యూటీ తహసీల్దార్ బషీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ చౌటపాలెం రైల్వే గేటు అవతల 400 ఎకరాలకు పైగా సాగు భూములు ఉన్నాయన్నారు. ఈ గేటు వద్ద భూ గర్భ వంతెన నిర్మించేందుకు రైల్వే శాఖ పరిశీలిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. అదేగనుక ఆ నిర్మాణం జరిగితే రైతాంగానికి అనేక ఇబ్బందులు కలుగుతాయన్నారు. భూగర్భ వంతెన నిర్మాణం వలన పొలాలకు వెళ్లే రైతులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు వస్తాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని చౌటపాలెం రైల్వే గేటు వద్ద భూగర్భ వంతెన నిర్మాణానికి అనుమతులు ఇవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌటపాలెం రైతులు పాల్గొన్నారు.

## కండలేరులో 41 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మే 20 ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి 41 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హై లెవల్ కెనాల్ ద్వారా 80 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 430 క్యూసెక్కులు,హెడ్ రెగ్యులేటర్ పవర్ హైస్ ద్వారా 710 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1270 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఆత్మకూరు పట్టణం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సరికొత్త మాస్టర్ ప్లాన్

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**





**నెల్లూరు, మే 20, ప్రభాత వార్త -వైద్యం** నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్‌పై నుడా చైర్మన్ కోటం రెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలపై విస్తృతంగా చర్చించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ఆత్మకూరు పట్టణాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం అన్నారు. పట్టణంలో రహదారుల విస్తరణ, అంతర్గత రోడ్ల కనెక్టివిటీ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, ఆధునిక డ్రెయినేజ్ వ్యవస్థ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు సూచించాం అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు సమానంగా అభివృద్ధి చెందేలా అవసరాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజలకు మెరుగైన పౌరసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించాం అన్నారు. పట్టణ విస్తరణ, పెరుగుతున్న జనాభా అవసరాలు, భవిష్యత్తులో ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దర్ఘకాలిక ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

## జిల్లా మలేరియా అధికారి మైలపల్లి సింహచలంను మర్యాదపూర్వకంగా కలిసిన పీఎంపీలు



**నెల్లూరు, మే20, ప్రభాతవార్త –వైద్యం** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నూతనంగా జిల్లా మలేరియా అధికారిగా మైలపల్లి సింహాచలం బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించా రు. మలేరియా అధికారి మైలపల్లి సింహాచలం మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట ఫైలేరియా విభాగంలో సీనియర్ ఎంట మాలజిస్ట్‌గా పని చేస్తూ పదోన్నతిపై నెల్లూరులో బాధ్యతలు చేపట్టానని తెలిపారు. రానున్నవర్షాకాలంలో మలేరియా వ్యాధి నియంత్రణ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి సంవత్సరం మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహిస్తామని సాధారణంగా దోమలు ఎక్కువగా వృద్ధి చెందే వర్షాకాలం ప్రారంభానికి ముందు జూన్ 1 నుండి 30 వరకు మాసోత్సవాలు జరుగుతాయని తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న పీఎంపీలు మలేరియా మాసోత్సవాలలో భాగస్వాములు కావాలనికోరారు. నెల్లూరు జిల్లాను మలేరియా రహిత జిల్లాగా చేసేందుకు మీరందరూ కృసి చేయాలని విజ్ఞప్తి చేశారు. యూపీహెచ్‌సీ కోఆర్డినేటరన కొండాపురం వెంకటేశ్వర్లు, జిల్లా పీఎంపీ నాయకులు శాఖవరపు వేణుగోపాలన, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాసు, శంకరరావు పాల్గొన్నారు.

## మూతబడ్డ మెడికల్ షాపులు

**- మందుల షాపుల బంద్ విజయవంతం**

**- ఆన్‌లైన్ మందుల అమ్మకాలను అరికట్టాలి**

**- నకిలీ మదులకు వ్యతిరేకంగా మా పోరాటం**

**- బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు**

**- కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సభ్యులు**






**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త -వైద్యం** దేశవ్యాప్తంగా ఔషధ వ్యాపార రంగాన్ని కాపాడాలని కోరుతూ ఏఐవోసీడీ, ఏపీసీడీఏ పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన భారత్ బంద్‌కు నెల్లూరు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సభ్యులు గాంధీ బొమ్మ ప్రధాన కూడలి మందులు షాపులు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మసీ రంగం ప్రస్తుతం ఎన్నో తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటుందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఏఐ ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్లు, అనధికారిక ఆన్‌లైన్ మందుల విక్రయాలు, యాంటీబయోటిక్స్ దుర్వినియోగం జరుగుతుందన్నారు. ఫార్మసీ చట్టాల అమలులో లోపాలు, రోగుల భద్రతకు ముప్పుగా మారుతున్న అక్రమ కార్యకలాపాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న జీఎస్ ఆర్ 220(ఈ) నిబంధనల కారణంగా చిన్న, మధ్య తరహా మెడికల్ షాపులపై అదనపు భారం పడుతోందని అన్నారు. ఔషధాల నిల్వ, రికార్డు నిర్వహణ, లైసెన్సింగ్ , నియంత్రణల విషయంలో తీసుకొస్తున్న మార్పులు గ్రామీణ, చిన్న పట్టణాల్లో పనిచేస్తున్న రిటైల్ కెమిస్టుల మనుగడను సంక్షోభంలోకి నెట్టే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.అలాగే జీఎస్ఆర్ 817(ఈ) నిబంధనల అమలులో స్పష్టత లేకపోవడం వల్ల ఫార్మసిస్టులు , వ్యాపారులు అనేక పరిపాలనా సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న నియంత్రణలు ప్రజారోగ్య రక్షణకు ఉపయోగపడాలి గానీ, చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఉండకూడదని స్పష్టం చేశారు.రోగుల ప్రాణ భద్రతను కాపాడటంలో ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకమని, సరైన నియంత్రణలు లేకుండా ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు కొనసాగితే ప్రజారోగ్య వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా ప్రిస్క్రిప్షన్ మందులు నిర్బంధ నియంత్రణల లేకుండా అందుబాటులోకి రావడం వల్ల యువతలో మందుల దుర్వినియోగం పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.ఫార్మసీ రంగంలో పనిచేస్తున్న వేలాది చిన్న కెమిస్టుల జీవనోపాధిని పరిరక్షించేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని, అక్రమ ఆన్‌లైన్ విక్రయాలను అరికట్టాలని, రిజిస్టర్డ్ ఫార్మసిస్టుల హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.బంద్ సందర్భంగా జిల్లాలోని మందుల షాపుల యజమానులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి ఐక్యతను చాటడం అభినందనీయమన్నారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కొన్ని అవసరమైన మందుల షాపులు మాత్రమే తెరిచి ఉంచినట్లు వారు తెలిపారు.అపోలో ఫార్మసీ యాజమాన్యం కూడా ఆసుపత్రులలోని షాపులను మినహాయించి మిగతా షాపులను బంద్‌కు సహకరించడం పట్ల సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పేరూరి ప్రదీప్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, నరేంద్ర ,కార్యవర్గ సభ్యులు అశోక్, అయిత భాస్కర్, అనీల్, సుధా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛతా కార్యక్రమం



వింజమూరు, మే 20, ప్రభాతవార్త పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని డిప్యూటీ ఎంపీడీవో వింజమూరు పంచాయతీ కార్యదర్శి కే.రామారావు పేర్కొన్నారు. బుధవారం వింజమూరు పట్టణంలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పారిశుద్య డ్రైవ్‌లో భాగంగా ప్రధాన రహదారులకు ఇరువైపులా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. రోడ్డు పక్కన ఉన్న మురికి కూపాలను శుభ్రం చేయడంతో పాటు రహదారిల్లా మధ్యలో ఉన్న డివైడర్లను శుభ్రం చేసి అందంగా తీర్చిదిద్దారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా వ్యాపారస్తులకు ప్రజలకు తడి పొడి చెత్త వర్గీకరణపై అవగాహన కల్పించారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదని, ప్రతి ఒక్కరు డస్ట్‌బిన్‌లో మాత్రమే ఉపయోగించాలని డిప్యూటీ ఎంపీడీవో పేర్కొన్నారు. నిబందన ఉల్లంఘిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చుట్టూ కార్పొరేట్ విద్యాసంస్థలు

**బిట్రగుంట మే 20 ప్రభాతవార్త** బోగోలు మండలంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థుల కోసం కార్పొరేట్ విద్యాసంస్థల ప్రతినిధులు తమ సంస్థల్లో చేర్చుకునేందుకు పోటీ పడుతూ వాళ్ళ ఇల్లు చుట్టూ తిరుగుతున్నారు. ఇందుకోసం వారి తల్లిదండ్రులకు పలు తాయిలాలు ప్రకటిస్తూ మా సంస్థలో చేర్చుకుంటే అన్ని మేమే చూసుకుంటాం అని భరోసా ఇస్తున్నారు. అయితే మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ప్లస్ టు ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్చుకునేందుకు ఉపాధ్యాయులు మొక్కుబడిగా ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫస్టు లోనూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సౌకర్యాల కోసం ఖర్చు చేస్తున్న ఆ దిశగా విద్యార్థినీ విద్యార్థులను చేర్చుకునేందుకు మొక్కుబడిగా ప్రచారం నిర్వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.ఈదిశగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో లక్షలాది రూపాయలు నెలకు వేతనం పొందే అధ్యాపకులు కూడా ప్రయత్నిస్తే ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేరే విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ విద్యా విద్యా సంస్థల్లో చేరేందుకు ఆసక్తి కనపరుస్తారు. ఈ దిశగా జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటే జిల్లాలోని అన్ని మండలాల్లో సత్ఫలితాలు పొందే అవకాశం ఉంది.

## పాడుబడిన వసతి గృహంపై గుర్తు తెలియని మృతదేహం



**రాపూరు, మే 20 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని పాడుబడిన గిరిజన వసతి గృహం భవనంపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని బుధవారం స్థానికులు గుర్తించారు. గత రెండు రోజులుగా తీవ్రమైన దుర్గంధం వస్తుండటంతో స్థానికులు అనుమానంతో పా దుబడిన గిరిజన వసతి గృహం మిద్దెపైన పురు గులు పట్టి వున్న స్థితిలో వున్న ఒక పురుషుని మృతదేహాన్ని గుర్తించిన వారు రాపూరు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే సిబ్బందితో కలసి అక్కడికి చేరుకున్న రాపూరు ఎస్ఐ కె. తిరుమల రావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు ఎవరు, ఇక్కడికి వచ్చి ఎందుకు మృతి చెందాడు అన్న విషయాలను ఆరా తీశారు. ఈ మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కండలేరు మట్టి కట్ట పనులు పరిశీలించిన మిడతల రమేష్



**రాపూరు, మే 20 ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయం మట్టికట్టపై జరుగుతున్న పనులను బుధవారం నమామి గంగే రాష్ట్ర కన్వీనర్, బిజెపి నేత మిడతల రమేష్ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండలేరు మట్టికట్టపై జరుగుతున్న పనులు డ్యామ్
పటిష్టతను దెబ్బతీసే విదంగా వున్నాయన్నారు. డ్యాం రక్షణ కోరకు మట్టి కట్టపై ఏర్పాటు చేసిన క్యాచ్ కెనాల్సును ఎందుకు కుల్చాల్సి వచ్చిందో ఇంజనీరింగ్ అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడ జరుగుతున్న పనులు పరిశీలిస్తే జలాశయం పటిష్టత కంటే కాంట్రాక్టర్లు, అధికారుల ఆదాయ వనరుల కోసమే ఈ పనులు చేస్తున్నట్లు వుందని ఆయన ఆరోపించారు. చీఫ్ ఇంజనీర్ ఇనస్పెక్షన్ నోట్ ఆధారంగా పనులు కేటాయించినట్లు తెలుస్తుందన్నారు. కాసుల కోసమే కట్టపై ఎంతో కాలంగా వున్న క్యాచ్ కెనాల్స్ పగుల కోట్టేందుకు అనుమతించిన సిఇ వైఖరిపై కూడా అనుమానాలు వున్నట్లు ,నిధుల దుర్వినియోగమే కాకుండా జలాశయం మట్టి కట్ట దెబ్బతినే విధంగా జరుగుతున్న పనులపై డ్యాం సెప్టీ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు మిడతల రమేష్ తెలిపారు. ఈయన వెంట నాయకులు నరాల సుబ్బా రెడ్డి, ముదమాల రమేష్ రెడ్డి, చింతగింజల సుబ్రమణ్యం, రాచపూటి ధనుంజయ రావ్, వెంకటరత్నం నాయుడు తదితరులున్నారు.

## ఎక్కడ పడితే అక్కడ కొబ్బరిబోండాలు



ఉదయగిరి, మే 20, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరిలో ఖాళీ బోండాల పారవేత ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతుంది. కొబ్బరి బోండాల వ్యాపారులు ఆనకట్ట సమీపంలో బోండాలను వేయడంతో వాటిలో నీరు నిల్వ చేరి దోమలు విస్తరిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిసర ప్రాంతాలలో నివాసాలు ఉండడంతో వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అధికారులు స్పందించి పట్టణ శివారు ప్రాంతాలలో ప్రత్యేకంగా పారవేత స్థలం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉదయగిరి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంనకు వెళ్లాలంటే ఇబ్బందే




ఉదయగిరి, మే 20, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులుఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రి సిబ్బంది తమ ద్విచక్ర వాహనాలను ప్రవేశ ద్వారానికి అడ్డంగా నిలిపివేయడంతో రోగులు, వృద్దులు,గర్భిణీలు ఇబ్బంది పడుతున్నారు. అత్యవసరంగా వచ్చే వారికి కూడా రాకపోకలలో అంతరాయం కలుగుతుందని ప్రజలు అన్నారు. వెంటనే మెడికల్ అధికారులు స్పందించి వాహనాల పార్కింగ్ ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని కోరారు.

## ఆత్మకూరులో మెడికల్ షాపులు బంద్




ఆత్మకూరు,మే20,ప్రభాతవార్త: భారత్ మెడికల్ సమాఖ్య ఆల్ ఇండియా అసోసియేషన్ పిలుపుమేరకు బుధవారం ఆత్మకూరు పట్టణంలో మెడికల్ షాపులు మూసివేసి దుకాణాదారులు బంద్ నిర్వహించారు.పట్టణంలోని 21మందుల దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసి సమ్మెకు మద్దతు తెలిపారు. ఆన్‌లైన్‌లో మందులు విక్రయించే ఈఫార్మసి సంస్థలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిఇస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపుమేరకు రీటైల్ షాపులు బంద్ పాటించారు. ఈ విధానం వలన ఇబ్బందికరంగా, నష్టదాయకంగా ఉందంటూ మందుల షాపుల యజమానులు అఖిలభారత , రాష్ట్ర అసోసియేషన్ పిలుపుమేరకు ఒక్కరోజు బంద్ పాటించారు. జిల్లా మెడికల్ సోసియేషన్ ఆదేశాల మేరకు బంద్‌లో పాల్గొన్నామని ఆత్మకూరు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. మందుల కోసం కొంతమేర ప్రజలు ఇబ్బంది పడ్డారు.

## గిరిజన తల్లి, కొడుకుపై ఇటుకల వ్యాపారి అమానుష దాడి

**- డబ్బులు అడిగినందుకు కులం పేరుతో దూషణ.. ట్రాక్టర్‌తో తొక్కించి హత్యాయత్నం**



**ఇందుకూరుపేట, మే 20, ప్రభాతవార్త** కోడూరుపాడు కల్తీ కాలనీలో నివాసముంటున్న కానూరు రత్నమ్మ, ఆమె కుమారుడు కానూరు వెంకటేశ్వర్లు నెల్లూరు సరస్వతి నగర్‌కు చెందిన బూదాటి చిన్నబ్బయ్య అనే వ్యక్తికి ఇటుక రాయి సప్లై చేయమని ఒప్పందంతో రూ.51,000అడ్వాన్స్ ఇచ్చారు. అలాగే నెలకు రూ.7000 చొప్పున అద్దె చెల్లించేలా ఒక ట్రాక్టర్ ట్రక్కును కూడా చిన్నబ్బయ్యకు అప్పగించారు. అయితే, నెలలు గడుస్తున్నా చిన్నబ్బయ్య అటు ఇటుకలు సప్లై చేయక, ఇటు అద్దె డబ్బులు ఇవ్వక, అడిగితే సరైన సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తూ వచ్చాడు. ఈ క్రమంలో సోమవారం మండలంలోని జగదేవిపేటకు ఇటుక రాయి లోడు కోసం బూదాటి చిన్నబ్బయ్య వచ్చాడనే సమాచారంతో కానూరు రత్నమ్మ, ఆమె కుమారుడు వెంకటేశ్వర్లు అక్కడకు వెళ్లారు. మా డబ్బులు మాకు చెల్లించమని అని పద్ధతిగా అడిగారు. దాంతో ఆగ్రహంతో ఊగిపోయిన చిన్నబ్బయ్య తాము గిరిజనుల మనే కనీస గౌరవం లేకుండా అత్యంత హీనంగా కులం పేరుతో దూషించడం మొదలు పెట్టాడు. అంతటితో ఆగక, తల్లి కొడుకు ఇద్దరిపై విచక్షణారహితంగా భౌతిక దాడికి దిగాడు. అనంతరం వారిని చంపే ఉద్దేశంతో తాను తెచ్చిన ట్రాక్టర్‌తో బలంగా ఢీకొట్టాడు. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి.. నన్నెవ్వరూ ఏమి చేయలేరు అంటూ అక్కడి నుంచి ట్రాక్టర్‌తో సహా రౌడీలా పారిపోయాడు.

**కాళ్లు విరిగి, రక్తపు మడుగులో బాధితుడుః** ట్రాక్టర్ అమానుషంగా ఢీకొట్టడంతో రత్నమ్మ, వెంకటేశ్వర్లు ఇద్దరి కాళ్లు విరిగిపోయాయి. తీవ్ర రక్తస్రావమై, అపస్మారక స్థితిలో వారు అక్కడ పడిపోయారు. అటుగా వెళ్తున్న ఒక మానవతావాది అయిన ఆటో డ్రైవర్ , వారి పరిస్థితిని గమనించి వెంటనే తన ఆటోలో ఎక్కించుకుని నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారిద్దరూ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. ఇంద పెద్ద దారుణం జరిగితే, ఇందుకూరుపేట పోలీసులు మాత్రం నిందితుడికి కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. బాధితులు చావుబతుకుల్లో ఉంటే, నిందితుడిపై బలమైన సెక్షన్లు నమోదు చేయకుండా, కేసును నీరుగార్చేలా చాలా సాదాసీదాగా, తూతూ మంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని, బాధితుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అమానుష దాడిపై గిరిజన సంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. న్యాయంగా డబ్బులు అడిగినందుకు గిరిజన తల్లి, కొడుకుపై హత్యాప్రయత్నానికి ఒడిగట్టిన బూదాటి చిన్నబ్బయ్యను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ , అట్రాసిటీ చట్టం కింద , హత్యాప్రయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్త ఆందోళనలు చేపడతామని గిరిజన నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## 21 నుండి జూన్ 2 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు



**ఉదయగిరి, మే 20, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని అల్లూరి రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మే 21 నుండి జూన్ 2 వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని పరీక్షల నిర్వహణ చీఫ్ సూపరింటెండెంట్ వి.శ్రీనివాసరావు తెలియజేశారు. బోర్డు నిబంధనలు అనుసరించి పరీక్షలు సజావుగా జరిగే విధంగా చూడాలని సిబ్బందికి తెలియజేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని మెడికల్ సిబ్బందిని, విద్యార్థులకు అవసరమైన తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. జనరల్, ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. ఉదయం 50 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, పరీక్షలు నిర్వహిస్తారని మధ్యాహ్నం 31 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పబ్లిక్ పరీక్షల డిపార్టుమెంట్ అధికారిణి బి.శాంతి, అధ్యాపక సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో ఊసే లేని క్యూరింగ్



**ఉదయగిరి, మే 20, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణాలకు క్యూరింగ్ గగమైంది. నెల రోజుల నుండి ఫిల్లర్లకు బేస్‌మట్టం గోడలకు గుత్తేదారు అడపాదడప నీరు పట్టుకున్నారని పలువురు వాపోతున్నారు. ఈ నిర్మాణాలు ఎన్ని రోజులు నిలుస్తాయోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణాలకు రోజు క్యూరింగ్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఉదయగిరిలో మెడికల్ షాపులు బంద్




**ఉదయగిరి, మే 20, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి నందు దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్ మందుల విక్రయాలను వ్యతిరేకిస్తూ ఫార్మసిస్టు సంఘాలు ఇచ్చిన బంధు పిలుపు మేరకు ఉదయగిరి ఫార్మాసిస్టులు మెడికల్‌షాపు యజమానులు మద్దతుతెలిపారు. స్వ చ్ఛందంగా మెడికల్ సాపులు మూసివేశారు. నియంత్రణ లేకుండా ఆన్‌లైన్‌లో మందులు విక్రయాలు ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే ప్రమాదం ఉందని చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## పార్టీని జిల్లాలో తిరుగులేని శక్తిగా తయారు చేద్దాం : కాకాణి



**దుత్తలూరు మే 20, ప్రభాతవార్త** దుత్తలూరు, ఉదయగిరి, కోదూరు, పాలిచర్లపాడు గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డితో కలిసి దుత్తలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో పలు విషయాలు చర్చించారు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గర్వపడాలని పేర్కొన్నరూ SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) చేపడుతున్నందున బూత్ ఏజెంట్ లను నియమించుకొని సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన కాకాణి.. పోలీసు అధికారులు కొంతమంది ఓవరాక్షన్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కాకాణి దృష్టికి తీసుకువెళ్లిన స్థానిక నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేజర్ల వెంకట సుబ్బారెడ్డి, మాతృమూర్తి , వెంకట సుబ్బమ్మ ఇటీవల మృతి చెందడంతో చౌటపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు కోడూరు కు చెందిన కావల్ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డిల తండ్రి, దశరధ రామిరెడ్డి గారి ఉత్తర క్రియలకు హాజరై, కుటుంబ సభ్యులను పరామర్శించిన కాకాణి పాలిచర్లపాడు గ్రామానికి చెందిన మోమిడి రమణయ్య ఇటీవల మృతి చెందడంతో , కుమారుడు ఏడుకొండలు, కుటుంబ సభ్యులను పరామర్శించారు ఎన్నికల కమీషన్, SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) చేపడుతున్న సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్ లు అందరూ, చక్కటి అవగాహనతో వ్యవహరించి ,అర్హులైన వారందరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉంచే విధంగా, అనర్హులను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలి ఎన్నికల కమీషన్ నిర్వహించే, SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) కార్యక్రమం జరిగేటప్పుడు, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా ,నియోజకవర్గాల ఇన్చార్జిలతో పాటు, జిల్లా అధ్యక్షుడిగా నేను కూడా అందుబాటులోనే ఉంటాను కనుక, మా దృష్టికి తీసుకురావచ్చు అధికార పార్టీ విచ్చలవిడిగా ప్రవర్తించే పరిస్థితులు ఉంటే, మా దృష్టికి వచ్చిన వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఖచ్చితంగా నిలువరిస్తాం కూటమి ప్రభుత్వం పెట్రో, డీజిల్ ధరలను ఇబ్బడి, ముబ్బిడిగా పెంచి ప్రజలపై తీవ్రభారం మోపుతుంది చంద్రబాబు,లోకేష్, 2024 ఎన్నికలకు ముందు ఆంధ్రాలో పెట్రోల్ ,డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, కూటమి ప్రభుత్వం రాగానే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని, నియంత్రిస్తామని, చెప్పడంతో పాటు మేనిఫెస్టోలో కూడా పొందుపరిచారు కూటమి ప్రభుత్వం పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలపై వసూలు చేస్తున్న వ్యాట్ ను కూడా తగ్గించకుండా ప్రజలపై అదనపు భారాన్ని మోపుతుంది పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని పదేపదే మాట్లాడిన చంద్రబాబు, లోకేష్ లు , మౌనంగా ఉండడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు చంద్రబాబు మత్స్యకారులను ఉద్ధరించడానికి ఏదైనా కార్యక్రమాలు చేపడతాడేమోనని ఆశతో ఎదురుచూసిన మత్స్యకార కుటుంబాలకు ఎటువంటి లబ్ధి జరగకపోగా, కేవలం డ్రామాలతో సరిపుచ్చుకున్నాడు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ, మత్స్యకారులకు భరోసా కల్పించేందుకు జగన్ మోహన్ రెడ్డి పర్యటిస్తే, చంద్రబాబుకు వెన్నులో వణుకు వస్తుంది చంద్రబాబు తన ఉపన్యాసంలో సాగర్ డిఫెన్స్ ప్రైవేటీకరణ గురించి గానీ, కరైకల్ బోట్లు దొంగతనంగా విడిపించిన విధానాన్ని గురించి గానీ, ప్రస్తావించకపోవడం మత్స్యకారులకు ఆగ్రహం తెప్పించింది చంద్రబాబు సాగర్ డిఫెన్స్ కి కుదుర్చుకున్న ప్రైవేటీకరణ అగ్రిమెంట్ ను రద్దు చేస్తూ ప్రకటన చేస్తారని, దొంగతనంగా తరలి వెళ్లిన కరైకల్ బోట్లను మరలా స్వాధీనపరిచి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో ఉంచి,మత్స్యకారుల ఆత్మవిశ్వాసాన్ని కాపాడే విధంగా హామీ ఇస్తారని ఎదురుచూసిన మత్స్యకార కుటుంబాలకు, చంద్రబాబు ప్రవర్తన తీవ్ర నిరాశను మిగిల్చింది ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నట్లే , నెల్లూరు జిల్లా ప్రజలు కూడా మరలా జగన్మోహన్ రెడ్డి పాలన కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నా ,లేకపోయినా ఎల్లవేళలా ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు సదా సిద్ధంగా ఉంటుందని తెలియజేస్తున్నాం

## సత్యవతి భౌతికాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, మే 20 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన సీనియర్ హైకోర్టు న్యాయమూర్తి స్వర్గీయ మువ్వల వెంకట నారాయణ సతీమణి మువ్వల సత్యవతి మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పట్టణంలోని వారి నివాసానికి వెళ్ళి సత్యవతి భౌతికాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సత్యవతి సేవలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుతు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, స్థానిక నాయకులు, న్యాయవాదులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు బౌన్స్ కేసులో జైలు, జరిమాన

**కావలి, మే 20 ప్రభాతవార్త :** తీసుకున్న బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని కేసులో ముద్దాయి కోవూరు శాంతి నగరకు చెందిన బేతిరెడ్డి నగేష్ తండ్రి శేషయ్య అను అతనికి కావలి స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి పి.పరుసురాం జైలుశిక్ష విధించారు. ముద్దాయి తన అవసరాల నిమిత్తం స్థానిక ముసునూరు గ్రామానికి చెందిన కె.మురళిధరరావు వద్ద రూ.5లక్షలు అప్పు తీసుకోవడం జరిగింది. బాకీ చెల్లించే నిమిత్తం 6.50లక్షల రుపాయలకు ఇచ్చిన చెక్కు చెల్లలేదు. ఆయన లాయర్‌ద్వారా నోటీసులు పంపినా సమాదానం రాకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టు న్యాయమూర్తి విచారణ అనంతరం ఒక సంవత్సరం జైలుశిక్షణ విధించి రూ.6.50లక్షలు రుపాయలు జరిమానా విధించడం జరిగింది.

## సిఎంను కలవడానికి వస్తే అరెస్టులు చేయడం న్యాయమా




**కావలి, మే 20 ప్రభాతవార్త :** మత్స్యకారుల సేవ కార్యక్రమంలో భాగంగా తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసిన సిఎంను మా సమస్యలపై కలవడానికి వెలితే ఎమ్మెల్యే మమ్మలను అరెస్టు చేయించడం న్యాయమా అని మత్స్యకార మహిళలు మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్‌క్లబ్‌లో మత్స్యకార మహిళలు వాయిల పోలమ్మ, కాటంగారి నర్సమ్మ, ప్రళయకావేరి అలివేలమ్మ మత్స్యకార మహిళలతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాయిల పోలమ్మ మాట్లాడుతూ చెన్నాయిపాలెం పంచాయితీలోని పెద్దపట్టపాలెంలో గత 20ఏళ్ళుగా ప్రభుత్వ భూమిని 30 కుటుంబాలైన మేము సాగు చేస్తూ ఉండగా ఇటీవల కొందరు భూ కబ్జాదారులు మా పొలాలను స్వాధీనంచేసుకోవాలని మాపై ఒత్తిడి తెస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని గత ఆరు నెలలుగా కావలి రెవెన్యూ, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా మాకు న్యాయం చేయలేదని వాపోయారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చెప్పుకునేందుకు వెలుతుండగా పోలీసులు మమ్మలను బలవంతంగా ఆపివేసి సిఎంను కలిసే అవకాశం కల్పిస్తామని సాయంత్రం వరకు కలవనీయకుండా నిర్బంధించారని తెలిపారు.
ఎవరూ ఎన్ని ప్రయత్నాలుచేసినా ఈ విషయంపై సిఎంను కలసి విన్నవిస్తామని మా సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం ఆగదని తెలిపారు. అనంతరం దళిత సంఘర్షన సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి మాట్లాడుతూ మత్స్యకారులు చేసే న్యాయమైన పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు.

## రక్తదానం చేసిన లైఫ్‌లైన్ పౌండేషన్ సభ్యురాలు శిరీష



**కావలి, మే 20 ప్రభాతవార్త :** లైఫ్‌లైన్ పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో లైఫ్‌లైన్ పౌండేషన్ సభ్యురాలు శిరీష రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యఓఉలు తాటికొండ నవీన్ మాట్లాడుతూ ఎండలు ఎక్కువుగా ఉన్న సందర్భంగా రక్త నిధులలో రక్త కొరత ఏర్పడుతుంది. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని అన్నారు. రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకులో రక్త కొరతను గ్రహించి రక్తదానం చేసిన శిరీష ఎందరికో అదర్శప్రాయురాలుయ్యారని అన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన శిరీషకి ధన్యవాదాలు తెలిపారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి రక్తదాలను వారు అడ్మిట్ అయిన వాసుపత్రులకు పంపి రక్తదానం చేపిస్తున్నామని అన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

– సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య డిమాండ్



**గూడూరు, మే 20, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, సిఎన్జి ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య డిమాండ్ చేస్తూ బుధవారం గూడూరు లోని రిటైర్డ్ అధికారుల భవనంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, సిఎన్జి ధరలను తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తుందని, ప్రజలపై పెనుభారాలు మోపుతున్నదని విమర్శించారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతున్నదని దుయ్యబట్టారు. వంట గ్యాస్ పై 60 రూపాయలు, కమర్షియల్ గ్యాస్ పై 993 రూపాయలు, పెట్రోల్, డీజిల్ పై మూడు రూపాయలు చొప్పున, సిఎన్జి గ్యాస్ పై రూపాయి చొప్పున ధరలు పెంచి, వేల కోట్ల రూపాయల బారాలను మోపి సామాన్య ప్రజల నడ్డి విరిచిందని ఎద్దేవా చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ఈ ధరలను పెంచి తమ వర్గ నైజాన్ని చాటుకుందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, సిఎన్జి గ్యాస్ ధరలు పెరగడంతో రవాణా రంగంపై భారం పడటం, నిత్యావసర వస్తువుల ధరలతో పాటు, అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. సామాన్య ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. చమురు కంపెనీల ఒత్తిళ్లకు తలొగ్గి మరో 10 రూపాయలు పెట్రోల్, డీజిల్ పై పెంచడానికి మోడీ ప్రభుత్వం సాహసించడం దుర్మార్గమని అన్నారు. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, సిఎన్జి ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కె చంగల్ రావు, బిసిడబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు డి. నవ కోటి, ఎం అనిల్, నాయకులు రత్నయ్యలు పాల్గొన్నారు.

## గూడూరులో బడి పిలుస్తోంది

– ప్రభుత్వ పాఠశాలల పై అవగాహన



**గూడూరు, మే 20, ప్రభాతవార్త :** గూడూరు మండలంలో విద్యాశాఖ ప్రభుత్వము ఆదేశానుసారం బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జిఎస్ఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ హై స్కూల్ నుండి గూడూరు రెండో పట్టణం నందు బడి పిలుస్తోంది ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో టూ టౌన్ లోని మసీదు వీధి హరిజనవాడ వార్డులలో పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చండి అని విద్యార్థుల తల్లిదండ్రులకు అభ్యర్థిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక వసతులు విద్యా బోధన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ అందజేత ఉపాధ్యాయుల స్థితిగతులు ఒక్కొక్క తరగతికి ఒక్కొక్క ఉపాధ్యాయుడు మోడల్ ప్రైమరీ పాఠశాల అనే కాన్సెప్ట్ వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి రవీంద్రబాబు, జిఎస్ఆర్ఎమ్ హై స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, కొండగుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్య నేరం



**గూడూరు, మే 20, ప్రభాతవార్త :** ఆడపిల్లకు 18, మగబిడ్డకు 21 సంవత్సరాలలోపు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని జిల్లా వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ షేక్ షహనాజ్ తెలిపారు. గూడూరు రెండో పట్టణ సమీపంలోని గాంధీ నగర్ ప్రాంతంలో ఉన్న ఐసిడిఎస్ రూరల్ కార్యాల యంలో కిశోరి వికాసంలో భాగంగా కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న షహనాజ్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం, ఫోక్సో చట్టం, వరకట్న వేధింపులు వంటి వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు స్వరూపా రాణి, శివజ్యోతి, హైమావతి, రేణుక, చెంచులక్ష్మి, టాటా ట్రస్టు ప్రతినిధి పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఊనుగుంటపాళెం రోడ్డుపై ఆఫ్కో టిప్పర్ల పరుగులు

**కోట,మే20 ప్రభాతవార్త :** ప్రధాన రహదారులపై ఆఫ్కో టిప్పర్లు దూసుకెళ్తున్నాయి. వాహనదారుల, పాదచారుల ప్రాణాలను బలిగొంటున్నాయి.పరిమితికి మించిన లోడుతో వెళుతున్నా అధికారులు చర్యలు తీసుకొవడం లేదు. ఇక్కడా జిడి రోడ్డుపై సాగరమాల టిప్పర్లు ఆటు ఇసుక లోడుతో వేళ్లుతున్న టిప్పర్లు అదే వేగంతో దూసుకుపోతున్నాయి. పోలీసులు ప్రేక్షక ప్రాత వహిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి, ఊనుగుంటపాళెం రోడ్డు మార్గంలో ఓ టిప్పర్ బైక్‌ను ఢీకొనడంతో గ్రామస్థులు రోడ్డుపై భైఠాయించారు. ఇలా ఎక్కడ ఒక చోట టిప్పర్లు వేగానికి ప్రజలు బెంబేలేత్తున్నారు. దీనికి తోడు బాగున్న రోడ్లు అధ్వాన్నంగా మారియి.ఈ నేపధ్యంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అతి వేగం ,సామర్ద్యానికి మించిన గ్రావేల్ లోడ్‌తో వెళ్లే వాహనాలను గనులు,పోలీసు, రవాణాశాఖలు సమన్వయంతో నియంత్రించాల్సిన అవసరం ఉంది మైనింగ్ అధికారులు, పోలీసులు జోక్యం చేసుకుని టిప్పర్ల వేగానికి కళ్లెం వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నడినెత్తిన నిప్పున వాన వేడిగాలులు ఉక్కబోతతో జనం అవస్థలు

**కోట,మే 20 ప్రభాతవార్త :** ఈడ్చికొడుతున్న వేడి గాలులు..నడి నెత్తిన నిప్పుల వాన.. బయటకొస్తే కళ్ల మంటలు. నిలువునా నీరైపోతున్న తీరు.. భానుడి భగభగలతో బుధవారం జిల్లా మండిపోయింది. అత్యధికంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం 10 గంటల నుంచే వాతావరణం అగ్ని గుండంలా మారిపోయింది. వడగాల్పులు తీవ్ర ప్రతాపం చూపించాయి.సాయంత్రం 6గంటల దాటినా తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. రోడ్డన్నీ ఖాళీగా కనిపించాయి. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ఇప్పటికే విపత్తుల నిర్వహణ శాఖ ప్రజలను హెచ్చరించింది.జనం ఉక్కబోత నుంచి ఉపశమనం కోసం ఏసీలు, ఫ్యాన్లు, కూలర్లు, విరివిగా వినియోగించడంతో కరెంట్ వినియోగం గరిష్ట స్ధాయికి చేరుకుంటోంది.రాత్రి వేళల్లో ఎక్కాడ కరెంటు సరఫరాకు అంతరాయం కలగకండా చర్యలు తీసుకుంటున్నామని మరో పక్క విద్యుత్ శాఖ కోట సబ్‌డివిజన్ ఎడి చిన్నయ్య చెప్పారు.సాంకేతికపరంగా సమస్యలు వస్తే యుద్ధప్రాతిపికన సరఫరా పునరుద్దరణకు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచామని తెలిపారు. ఎక్కడైనా సరఫరాకు అంతరాయం కలిగితే మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన పరికరాలతో సిద్దంగా ఉన్నామని ఆయన తెలిపారు.

## కండలేరు డ్యాం పై క్యాచ్ కెనాల్స్‌ను పరిశీలించిన బిజెపి నేతలు



**పొదలకూరు, మే 20, ప్రభాతవార్త :** కండలేరు మట్టికట్టపై జరుగుతున్న పనులు డ్యామ్ పటిష్టతను దెబ్బతీసేవిగా ఉన్నాయని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలిపారు. డ్యాం రక్షణ కొరకు మట్టి కట్టపై ఏర్పాటు చేసి ఉన్న క్యాచ్ కెనాల్స్‌ను ఎందుకు కూల్చాల్సి వచ్చిందో ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పాలని రమేష్ డిమాండ్ చేశారు. జరుగుతున్న పనులను పరిశీలిస్తే జలాశయ పటిష్టత కంటే కాంట్రాక్టర్లు అధికారులు ఆదాయ వనరుల కోసమే ఈ పనులు చేస్తున్నట్లు బిజెపి భావిస్తుందన్నారు. చీఫ్ ఇంజనీర్ ఇన్స్పెక్షన్ నోట్ ఆధారంగా ఈ పనులు కేటాయించారని తెలుస్తుందని, కాసుల కోసం డామ్ క్యాచ్ కెనాల్స్ పగులు కొట్టేందుకు అనుమతించిన సిఈ వైకిరిపై కూడా పలు అనుమానాలు ఉన్నాయన్నారు. నిధుల దుర్వినియోగమే కాకుండా జలాశయం మట్టి కట్ట దెబ్బతినేలా జరుగుతున్న పనులపై డ్యామ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, ముడమాల రమేష్ రెడ్డి, చింత గింజల సుబ్రమణ్యం, రాచపూటి ధనంజయరావ్, వెంకటరత్నం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కాలిపోతున్నాయ్.. పేలిపోతున్నాయ్

– వేసవిలో పెరిగిన విద్యుత్ వినియోగం



**కోట, మే 20 ప్రభాతవార్త :** వేసవిలో భానుడు తన ప్రతాపాన్ని మనుషులు, జీవాలపైనే కాకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపైన చూపుతున్నాడు. జిల్లాలో విద్యుత్ వినియోగం బాగా పెరిగింది. సరఫరాలో సాంకేతిక సమస్యలు, అధిక లోడుతో ట్రాన్స్‌ఫార్మర్లు ఒత్తిడి తట్టుకోలేక కాలిపోతూ. పేలిపోతున్నాయి. మరమ్మతుల కేంద్రానికి అక్కడ బాగు చేయించడం రైతులకు ఆర్థిక భారంగా మారింది. మరోవైపు ఎస్‌పిడిసిఎల్‌కు ఆర్థికంగా గుదిబండగా పరిణమించింది. రైతుల నెత్తిన అదనపు భారం దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను బాగు చేయించాలంటే కత్తి తడిసి మోపెడవుతుంది. పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సిబ్బందికి డబ్బులు చెల్లించాల్సి వస్తుంది. పొలం నుంచి తీసుకెళ్లి తిరిగి తెచ్చుకోవాలంటే రవాణా కోసం మరో రూ.2,500 రైతులు ఖర్చు చేస్తున్నారు.

## వైసిపి గ్రామ కమిటీలతో బ్రాహ్మణపల్లిలో సమావేశం నేడే

**మర్రిపాడు,మే20,ప్రభాతవార్త:** ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిశీలకులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి,కూనం సుధాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మర్రిపాడు మండలంలో గురువారం గ్రామ కమిటీలతో మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో సమావేశం,వెరిఫికేషన్ జరుగుతుందని మేకపాటి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 10 గంటలకు బ్రాహ్మణపల్లి, 10.30 గంటలకు పెగళ్ళపాడు, 11గంటలకు కంపసముద్రం గ్రామాల్లో సమావేశాలు జరుగుతాయని కావున ఆయాగ్రామ నాయకులు , గ్రామకమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో పాల్గొనాలని వారు కోరారు.

## మహిళలకు రక్షణ శక్తియాప్



**దగదర్తి, మే 20, ప్రభాతవార్త :** దగదర్తి పోలీసు స్టేషన్ పరిధిలో శక్తి యాప్ వినియోగంపై మహిళలకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు కావలి డీఎస్పీ సూచనల మేరకు రూరల్ సీఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని కావలి సబ్ డివిజన్ శక్తి టీమ్ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారాన్ని ఎలా చేరవేయాలో వివరించారు. యాప్‌లో ఉన్న భద్రతా ఎమర్జెన్సీ అలర్ట్ వ్యవస్థ లొకేషన్ షేరింగ్ వంటి సౌకర్యాలను ప్రదర్శిస్తూ మహిళలకు ప్రాక్టికల్ డెమో ఇచ్చారు. మొబైల్లో గూగుల్ యాప్‌లో నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలియజేశారు. శక్తి యాప్ వల్ల గుర్తు తెలియని వ్యక్తుల అసభ్యంగా ప్రవర్తించిన ఎవరైనా కిడ్నాప్ చేసిన శక్తి యాప్‌లోని బటన్ నొక్కితే.. దానిలోని లొకేషన్‌ను బట్టి ఆ లొకేషన్ చేరుకుని వారిని కాపాడటం జరుగుతుందన్నారు. మహిళలు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో దగదర్తి ఎస్సై జంపాని కుమార్, శక్తి టీం ఎస్సై గోపిచంద్, దగదర్తి మండల డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఏపీఎం లలిత, అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కోటలో మెడికల్ షాపులు బంద్

**కోట, మే 20 ప్రభాతవార్త :** ఆన్‌లైన్ ఫార్మశిల (ఈ-ఫార్మశి) అమ్మకాలను వ్యతిరేకిస్తూ వ్యాపార సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం కోట మండలంలోని మందుల షాపులు మూతపడ్డాయి. ఈ బంద్ ప్రభావంతో కోట, విద్యానగర్ ప్రాంతాల్లో 15 మందుల దుకాణాలు మూసేశారు. దీంతో అత్యవసరమైన మందుల కోసం ప్రజలు అవస్థలు పడ్డారు.

## నా ఎస్సీ, నా ఎస్టీ, నా అక్కచెల్లెమ్మలను అంటూ నమ్మించి దళితులు గొంతు కోసిన జగన్‌రెడ్డి



**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త-వైద్యం :** కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలు పెట్టి అయిన యొక్క చావుకి వైసీపీ పార్టీ కారణం కాదా..? కోడి కత్తి డ్రామాతో దళిత బిడ్డ శ్రీనివాసుని ఐదేళ్లుగా జైల్లో మగ్గపెట్టి తల్లిదండ్రులు కష్టాలపాలు చేశారు. వరప్రసాద్ అనే వ్యక్తి అక్రమ ఇసుక దందాను ప్రశ్నించేందుకు శిరోమండనం చేసి అవమానించారు. జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో దళిత మహిళ నాగమ్మను దారుణంగా అత్యాచారం చేసి కిరాతకంగా చంపేస్తే ఆ కుటుంబాన్ని పరామర్శించలేని జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శ చేయడానికి వెళ్ళిన వంగలపూడి అనితని, ఎంఎస్ రాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ పార్టీది కాదా..? జగన్‌మోహన్‌రెడ్డి నివాసానికి కోతవేటు దూరంలో దళిత యువతపై గ్యాంగ్ రేప్ రక్షణ ఎక్కడా..? గుంటూరు రమ్య బీటెక్ దళిత ఆడ బిడ్డను నడిరోడ్డుపై ఆగష్టు 15నాడు దారుణ హత్య.. ఇలా ఎన్నో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దళితులపై అత్యాచారాలు హత్యలు జరిగాయి. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో హత్యకు, అత్యాచారాలకు బలైన దళిత కుటుంబాలను పరామర్శించారా..? ఎన్నికల సమయంలో మాత్రమే జగన్‌మోహన్‌రెడ్డికి దళితుల యోగక్షేమాలు గుర్తుకు వస్తాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దళితుల యొక్క ప్రాణ, మానాలకు రక్షణ లేకుండా పోయింది. వైఎస్సార్‌సీపీ పార్టీని నమ్మే పరిస్థితి దళితులకు లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌లోన్స్ ఒక్కటి కూడా ఇవ్వలేదు. దళిత పిల్లలకు విదేశీ విద్యను జగనన్న విదేశీ విద్య అని పేరు మార్చి నీరు కార్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దావా పెంచలయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సలేంద్రబాబు, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దారా విజయ్‌బాబు, రాష్ట్ర ఎస్సీ కార్యదర్శి మైఖేల్, విజయ్ కుమార్, నియోజకవర్గ దళిత నాయకులు జగన్, రవి, మస్తాన్, లాజరస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాతపాడులో వన్ మంత్ వన్ విలేజ్ కార్యక్రమం

**చేజర్ల, మే 20, ప్రభాతవార్త :** చేజర్ల మండలం పాతపాడు గ్రామంలో నేడు గురువారం ఉదయం 10గంటలకు గ్రామ సచివాలయం వద్ద వన్ మంత్ - వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమం తహసీల్దార్ మస్తానయ్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి రెవెన్యూ సమస్యలు పలు సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించి రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గౌడ యువత ఐక్యంగా ముందుకు రావాలి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించిన గౌడ సంఘం పెద్దలు




**తోటపల్లి గూడూరు, మే 20, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్దలు మాట్లాడుతూ గౌడ కులస్తులు అనేక రంగాల్లో ఇంకా వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి, ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ లేబర్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని, కేవలం రూ. 20లతో ప్రమాద భీమా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రమాద సమయాల్లో ఇలాంటి బీమా కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. యువత అన్ని రంగాల్లో ముందుండి తమ ప్రతిభను చాటుకోవాలని, విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఎలాంటి సమస్య వచ్చినా గౌడ సంఘం పెద్దలను సంప్రదించాలని, సమాజ అభివృద్ధికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరకాల సీనయ్య గౌడ్ రమేష్ గౌడ్ భాస్కర్ గౌడ్ శ్రీనివాసులు గౌడ్ చక్రపాణి గౌడ్, మల్లికార్జున గౌడ్, శ్రీహరి గౌడ్, మోహన్ బాబు గౌడ్, దద్దువులు పవన్ తేజ గౌడ్, పవన్ గౌడ్, రాజేంద్ర, హేమంత్, రాధా క్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం



**కావలి, మే 20 ప్రభాతవార్త :** విద్యాశాఖ పిలుపు మేరకు బడి పిలుస్తోంది ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ఊరిబ డిని కాపాడుకుందాం కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పిం చాలని కరుతూ బుధవారం కావలి సమీపంలోని ఆడవి రాజుపాలెం మద్దూరుపాడు మెయిన్, ఎస్సీ కాలనీలో ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను తెలిపి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓలు బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ బడులు ఊరికి గర్వకారణమని పిల్లలను ఊరి బడిలో చదివించడం పట్ల తల్లిదండ్రులు సగర్వంగా బావించాలని పేర్కొన్నారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారని, ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థి మేధోవికాసానికి బాటలు వేస్తాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించడంతోపాటు అటుపోట్లను ఎదుర్కునే మనోధైర్యాన్ని కూడా కలిగి ఉంటారని తెలిపారు. ప్రభుత్వ బడులను రక్షించుకోకపోతే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని తెలిపారు. బడి వయసు ఉన్న పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెచ్ఎం మాధవరావు, ఆర్ఎంటియు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బిట్రగుంట రైల్వే అభివృద్ధి పై ముఖ్యమంత్రి స్పందించకపోవడం పట్ల ఈ ప్రాంతవాసులలో నిరాశ

**బిట్రగుంట మే 20 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట లో వందలాది ఎకరాల రైల్వే భూమి నిరుపయోగంగా ఉండడంతో ఈ ప్రాంతంలో ఏదైనా యూనిట్ ఏర్పాటు చేస్తే రైల్వే పరంగా అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఈ ప్రాంత ప్రజలు దశాబ్దాలకాలంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల రెండు సంవత్సరాల కిందట కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దశాబ్ద కాలం నిరీక్షణ సాకారం అవుతుందని అందరూ ఊహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారికంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మే 19వ తేదీన కావలి నియోజకవర్గం తుమ్మల పెంటకు మత్స్యకార సేవలో పాల్గొనేందుకు విచ్చేయడంతో దీనిపైన అధికారికంగా ఏదైనా ప్రకటన చేస్తారని అందరూ ఊహించారు. నియోజకవర్గంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి మినహా జిల్లాలో పారిశ్రామిక ప్రగతి, రామాయపట్నం పోర్టు, దగదర్తి మండలం దామవరంలో విమానాశ్రయం ఏర్పాటు, జిల్లాలో పారిశ్రామికంగా అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుపై ప్రస్తావించడం జరిగింది. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు , లోక్ సభ , రాజ్యసభలోను ప్రస్తావించడంతోపాటు రైల్వే బోర్డు దృష్టి కూడా తీసుకువెళ్లారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కూడా శాసనసభలో ఈ విషయాన్ని ప్రస్తావించి ఏకగ్రీవంగా తీర్మానాన్ని కూడా ఆమోదింప చేశారు. పలుమార్లు పార్లమెంటులోనూ, శాసనసభలోను ప్రస్తావించి ఈ అంశాన్ని ముఖ్యమంత్రి తుమ్మలపెంట వేదికగా ఏదయినా హామీ ఇస్తారని ఈ ప్రాంత వాసులుఆశలు పెంచుకున్నారు. అయితే బిట్రగుంట రైల్వేఅభివృద్ధి ప్రస్తావన పైన ముఖ్యమంత్రి ప్రకటన చేయకపోవడం వల్ల తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇకనైనా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు సమిష్టిగా కృషి చేస్తే ఈ ప్రాంత వాసుల దశాబ్దల కల నెలవేరే అవకాశం ఉంది. ఈ ప్రాంతంలో రైల్వే అభివృద్ధి కమిటీ లు అని చెప్పుకొంటున్నవారు కూడా ప్రజాప్రతినిధులు పైన వత్తిడి తేవాల్సిన బాధ్యత వారిపైన పార్టీలకు అతీతంగా ఎంతయినా ఉంది.

## విపిఆర్ నేత్ర శిబిరానికి విశేష స్పందన: ఒకే రోజు 274 మందికి ఉచిత కంటి పరీక్షలు





**కొడవలూరు, మే 20 ప్రభాతవార్త :** మండల కేంద్రం షాదీ మందిర్ లో నిర్వహించిన విపిఆర్ ఉచిత నేత్ర వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కొడవలూరు మండలంతో పాటు పరిసర మజరా గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఒకే రోజు మొత్తం 274 మందికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి వైద్య సేవలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు విపిఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్ర మంలో భాగంగా తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావులకు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, గ్రామ పార్టీ నాయకులు షేక్ జిలాని భాష ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ వినీల్ రెడ్డి, పంది శ్రీనివాసులు, కోవూరు వెంకీ, షేక్ బాషి,విపిఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదివర్తిలో పొలంబడి.. వేరుశనగ రైతులకు అవగాహన



**విడవలూరు, మే 20 ప్రభాతవార్త:** విడవలూరు మండలంలోని ముదివర్తి గ్రామంలో బుధవారం కోవూరు ఏడీఏ అనిత ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేరుశనగ పంటలో వచ్చే కుళ్లు తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ట్రైకోడెర్మా విరిడి ద్వారా విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో రైతులకు ప్రత్యక్ష డెమో ఏర్పాటు చేసి వివరించారు. వేరుశనగ సాగు సమయంలోనే రక్షక పంటలైన జొన్న, సజ్జ మొక్కలను పొలాల చుట్టూ వేసుకోవాలని సూచించారు. అలాగే వేరుశనగలో నెమటోడ్ సమస్య అధికంగా ఉండటంతో నివారణ చర్యల్లో భాగంగా బంతి మొక్కలను ఎర పంటగా, పచ్చ పురుగు నివారణకు ఆముదం మొక్కలను సాగు చేయాలని రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులకు బంతి మొక్కలు, ఆముదం గింజలు, జొన్న, మొక్కజొన్న విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఏఓ సిహెచ్ శ్రీ లక్ష్మి, ఏఈఓ విజయ్‌కుమార్, వీఏఏలు సాయి లక్ష్మి, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**కోవూరు, మే20 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని, ఈ పాఠశాలలను తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రైమరీ ఫౌండేషన్ స్కూల్ ప్రాంతాల్లో మనబడి-జ్ఞానబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ఎన్‌రోల్ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఉత్తమ ఫలితాలు సాధించాయన్నారు. జిల్లా స్థాయిలో ద్వితీయస్థానం నియోజకవర్గ స్థాయిలో ప్రథమస్థానం విద్యార్థులు సాధించారన్నారు. ఇటువంటి మంచి వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారికి అవసరమైన విద్యాకిట్లను పూర్తిగా ఉచితంగా అందజేయడమే కాకుండా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతి కూడా ఉందన్నారు. ఇటువంటి మంచి వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఉపాధి హామీ నిధులు వెంటనే విడుదల చేయాలి



**కోవూరు, మే20 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీకి సంబంధించిన నిధులు తగ్గించి పేదలకు ఉపాధి పని లేకుండా చేస్తున్నాయని, దీని వలన ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ నేతలు ఎస్‌కే గౌస్, షేక్ యస్థానిలు తెలిపారు. ఈ మేరకు బుధవారం కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయం ఎదుట ఒంటి కాళ్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫేస్ యాప్‌ను రద్దు చేయడమే కాకుండా రెండు పూట్ల పని విధానాన్ని రద్దు చేయాలన్నారు. పని చేసే చోట కనీస సౌకర్యాలు కల్పించడమే కాకుండా ఉపాధి అడిగిన వారందరికీ పని కల్పించాలన్నారు. కూలీలకు సంబంధించిన వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నేతలు రవి, శ్యామ్, మేరీ, రమేష్, తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేసిన లైఫ్‌లైన్ పౌండేషన్ సభ్యురాలు శిరీష



**కావలి, మే 20 ప్రభాతవార్త :** లైఫ్‌లైన్ పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో లైఫ్‌లైన్ పౌండేషన్ సభ్యురాలు శిరీష రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యఓులు తాటికొండ నవీన్ మాట్లాడుతూ ఎండలు ఎక్కువుగా ఉన్న సందర్భంగా రక్త నిధులలో రక్త కొరత ఏర్పడుతుంది. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని అన్నారు. రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకులో రక్త కొరతను గ్రహించి రక్తదానం చేసిన శిరీష ఎందరికో అదర్శప్రాయురాలుయ్యారని అన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన శిరీషకి ధన్యవాదాలు తెలిపారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి రక్తదాలను వారు అడ్మిట్ అయిన వాసుపత్రులకు పంపి రక్తదానం చేపిస్తున్నామని అన్నారు.

# నేటి నుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**-జిల్లా వ్యాప్తంగా 66 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ**
**-అన్నీ కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు, -పాల్గొననున్న 28430 మంది విద్యార్థులు**



**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త-విద్య** నేటి నుండి ఇంటర్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించటం జరుగుతుందని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్‌రావు తెలిపారు. బుధవారం నగరంలోని స్థానిన ఆర్ఐఓ కార్యాయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 66 కేంద్రాలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. అన్నీ కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటుచేయటం తో పాటూ ఆన్‌లైన్‌స్ట్రీమింగ్‌ను బోర్డు ఉన్నతాధికారులకు అందించటం జరిగిందన్నారు. ఈ పరీక్షల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 19384మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 9046మంది మెత్తంగా 28430మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రదమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు , ద్వితీయ సంవత్సరం (సీనియర్ ఇంటర్ )విద్యార్థులకు మద్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు అందరూ నిర్ణీత సమయానికంటే ముం దుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఒక్క నిముషం ఆలస్యమయినా కేంద్రాలోనికి అనుమతించబో మన్నారు. జిల్లాలోని నాలుగు సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశామన్నారు. అలాగే పరీక్షల నిర్వహణ, విద్యార్థుల సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు తమ కార్యాయంలో కంట్రోల్‌రూంను ఏర్పాటుచేయటం జరిగిందని 0861 2320312 నెంబర్‌కు కాల్ చెయ్యాలని సూచించారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు సిట్టింగ్‌స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్, హైపర్ కమిటీ, కస్టోడియన్స్, సిఎస్‌లు తదితర సిబ్బందితోపాటూ 660మంది ఇన్విజిలేటర్లను వినియోగించనున్నామని తెలిపారు. పరీక్షల నిర్వహణపై తమ సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తిచేయటం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించబోమని, అవకతవకలకు పాల్పిడిన ప్రయివేట్, కార్పోరేట్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయటంతోపాటూ ఆయా కళాశాలల అనుమతులను రద్దుచేస్తామని హెచ్చరించారు. తీవ్ర వేసవిని దృష్టిలో ఉంచుకుని పరీక్షలు జరిగే కేంద్రాల్లో మంచి నీటి సదుపాయం, ఓ ఆర్ఎస్ ప్యాకెట్స్‌ను అందుబాటులో ఉంచామన్నారు. విద్యార్థులు అందరూ ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ అసోసియేషన్‌చే మెడికల్ షాపులు బంద్



**గూడూరు, మే 20, ప్రభాతవార్త** ఆల్ఇండియా మెడికల్ షాప్స్ బందు పిలుపులో భాగంగా గూడూరు మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా తమ షాపులను మూసివేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి, సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్లో మందుల అమ్మకాలు, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నిలిపివేయాలని, నకిలీ మందుల అమ్మకాలను నివారించాలని వారు డిమాండ్ చేశారు. సీనియర్ అసిస్టెంట్ వందనకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాన్, కృష్ణ ప్రసాద్, అప్పారావు, దయాకర్ యాదవ్,వెంకటేశ్వర్లు, మురళి, కోటయ్య పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన ఆర్టీసి సమస్యలపై నిరసన



**గూడూరు, మే 20, ప్రభాతవార్త** నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గూడూరులోని ఆర్టీసీ డిపోఎదుట ఆర్టీసీ సమస్యలపై నిరసన కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ బస్సులను ఆర్టీసీ ద్వారా కొనుగోలు చేయాలని, వాటిని ఆర్టిసి సిబ్బందితోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, స్త్రీ శక్తి బస్సుల్లో జీరో టికెట్టు ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేసి మిగతా ప్రయాణికులకు టికెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని సిబ్బందిపై పనిభారం తగ్గించాలని, ప్రయాణికులకు సరిపడా కొత్త బస్సులు వెంటనే కొనుగోలు చేయాలని, ఏపీపీ టీడీ ఉద్యోగులను ఈ హెచ్ఎస్ నుండి మినహాయించి గతంలో ఆర్టీసీ నందు ఉన్న వైద్య సదు పాయం అమలు చేయాలని వారు డిమాండ్‌చేశారు. జోనల్ వైస్ ప్రెసిడెంట్ జె రత్నా కర్, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య, డిపో చైర్మన్ భాష, సెక్రటరీ ప్రవీణ్, పోలిరెడ్డి, రవి, గాంధీ, గురవయ్య, దిలీప్, పార్వతి మంజుల పాల్గొన్నారు.

## పన్ను రసీదుతో గ్రామకంఠం చిక్కులకు చెక్

**- రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**కోట, మే 20 ప్రభాతవార్త** గ్రామకంఠం భూములుంటే సాధారణంగా గ్రామంలోని నివాస ప్రాంతాలు, వీటికి సంబంధించిన ఆస్తుల వివరాలన్నీ రెవెన్యూ దస్త్రాల్లో స్పష్టంగా లేవు. వారసత్వంగా సంక్రమించిన పాత ఇళ్లు, స్థలాలకు స్పష్టమైన లింక్ డాక్యుమెంట్లు లేని పరిస్థితి. దీంతో ఈ స్థలాలు రిజిస్ట్రేషన్ కావడం లేదు. కొన్ని గ్రామాల్లో స్పష్టత ఉన్నా స్థానిక పంచాయతీ కార్యదర్శి లేదా వీఆర్ఓల నుంచి పొజిషన్ ధృవీకరణ పత్రం తీసుకురమ్మని సబ్ రిజిస్ట్రార్లు సూచిస్తున్నారు. దీంతో క్రయవిక్రయదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. రిజిస్ట్రేషన్లలో నెలకొన్న సాంకేతిక సమస్యలపై ఫిర్యాదులు అందడంతో.. ఇంటి ఖాళీ స్థలం, పన్ను రసీదుల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు లింక్ డాక్యుమెంట్లు తప్పనిసరి కాదని స్పష్టం చేసింది.

**సబ్ డివిజన్ కాక అవస్థలు** వెబ్ ల్యాండ్ రికార్డుల్లో ఒక సర్వే నంబర్ గ్రామకంఠంగా నమోదైతే అది నిషిద్ధ జాబితాలో ఉన్నా లేకున్నా క్రయవిక్రయాలకు ప్రభుత్వం అనుమతించింది. ప్రభుత్వ సామాజిక అవసరాలకు కేటాయించినవి మినహా మిగిలిన గ్రామకంఠం భూములను 22ఏ నిషిద్ధ జాబితా నుంచి తొలగిస్తూ 2015లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, గ్రామకంఠంగా నమోదైనా సరే నంబర్లు కూడా ప్రభుత్వ దేవాదాయ భూములుగా నమోదయ్యాయి. సబ్ డివిజన్ జరగకపోవడంతో ఆ సర్వే నంబర్‌లోనే మొత్తం విస్తీర్ణాన్ని 22ఏలో పెట్టారు. దీంతో క్రయవిక్రయాలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇప్పుడు చిక్కులన్నీ తొలగనున్నాయి.

## ఆడ బిడ్డలకు హామీలిచ్చి విస్మరించి నలుగురిని కనమంటూ మాతృత్వానికి ప్రోత్సాహకాలా చంద్రబాబు

**- మొయిళ్ల గౌరి రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు**



**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త-వైద్యం** 2020 విజన్‌కి ముందు ఇద్దరు పిల్లలు వద్దు ఒక్కరే ముద్దు. కు టుంబ నియంత్రణ పాటించండి అన్న చంద్రబాబు.. 2040 విజన్ ఎక్కువ మంది పిల్లలను కనండి. ఎంత మంది అయితే అంత ఎక్కువ డబ్బులు ఇస్తాం. ఇది విజనరీ విజన్. మొదటి దానికి మొగుడు లేడంటే కడ దానికి కల్యాణం అన్న సామెత లాగ ఇచ్చిన హామీలను అమలు చేయలేక బీద అరుపులు అరుస్తున్న బాబుగారు పిల్లలను కనండి అని చెప్పడం విడ్డూరంగా ఉందని ప్రజల అభిప్రాయం. మూడవ బిడ్డ పుడితే రూ.30వేలు, నాలుగువ బిడ్డ పుడితే రూ.40వేలు ఇస్తాను అంటున్నారు చంద్రబాబు. పిల్లలే సంపద సృష్టిస్తారు అంటున్న చంద్రబాబు ముందు ఒక్క బిడ్డను కన్న లోకేశ్‌కి పిల్లలను కనమని సూచన చేసి సమాజానికి ఆదర్శంగా ఉండాలని హితవు పలకాలి. లక్ష కోట్లు ఉన్న వాళ్ళ ఒకరిని కంటారు పేద మధ్య తరగతి వాళ్ల మాత్రం నలుగురిని కనాలా..? మోసే కావడి బరువు మనది కాదుగా అని చంద్రబాబు ఆలోచనలు. పౌష్టికాహార లోపంలో మన దేశం ఏ స్థానంలో ఉందో తెలుసా. నిరుద్యోగం ఏ స్థాయిలో ఉందో తెలుసా, రూపాయి విలువ పాతాళానికి పడిపోయింది. నిత్యవసర ధరలు అగ్గిపుల్ల అంటించిన తారాజువ్వల్లా పెరిగిపోతుంటే, ఒక బిడ్డనే పెంచడానికి కష్టమవుతుంటే నలుగురిని కనలా..? మహిళల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధలేకపోయిన పర్వాలేదు కాని మాతృత్వాన్ని వెలకట్టే ప్రోత్సా హకాలా చంద్రబాబు. సూపర్ సిక్స్ అంటూ, పూర్‌టు రిచ్ చేస్తాను అంటూ,బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ అంటూ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పేదరికం పెంచే ప్రోత్సా హకాలు అనటం అసమర్ధ పాలనకు అద్దం పడుతోంది. రెండేళ్లలో ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదు. 50 ఏళ్ళు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెన్షన్ వాగ్దానం ఏమయ్యింది. ఆడ బిడ్డ నిధి కింద నెలకి రూ.1500 ఇస్తానన్న హామీ ఏమైంది. ఉచిత బస్సు(స్త్రీ శక్తి) పథకం అమలుల వల్ల కాదంటూ మంగళం పాడే ఆలోచనే చేసిన చంద్రబాబు. పెరిగిన ఇంధన ధరల వల్ల సామాన్యులు, రైతులు, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉంటే. పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గిస్తానన్న హామీ ఏమైంది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, విద్య, ఉద్యోగం ఉపాధి అవకాశాలపై చంద్రబాబు ముందు శ్రద్ధ పెట్టాలి.

## టంగుటూరి ప్రకాశం పంతులు 69వ వర్ధంతి



**కావలి, మే 20 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్య మంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 69వ వర్ధంతిని బుధవారం 27వ వార్డు కోఆపరేటివ్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్నలూరు శ్రీదర్, అన్నలూరు వాల్మీనాథ్, నందనవనం నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన విపిఆర్ నేత్ర ఉచిత కంటి వైద్య శిబిరం





**కొడవలూరు, మే 20 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను అందు బాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విపిఆర్ నేత్ర ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం కొడవలూరు మండల కేంద్రం షాజీ మందిర్‌లో ఘనంగా ప్రారంభమైంది. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని టీడీపీ మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి ప్రజలు వందల సంఖ్యలో హాజరై తమ కంటి సమస్యలను వైద్యులకు వివరించారు. శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. శిబిరానికి హాజరైన ప్రజలు మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విపిఆర్ నేత్ర సేవలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని తెలిపారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షలు, వైద్య సలహాలు, కళ్లద్దాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరువలేనివని కొనియాడారు. ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరుతూ విపిఆర్ ఫౌండేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా సేవలు అందిస్తున్న నిర్వాహకులను స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ జిలాని భాష, గుండాలమ్మ పాలెం చైర్మన్ బద్వేల్ వినీల్ రెడ్డి, డైరెక్టర్ పంది శ్రీనివాసులు,ఐ టిడిపి మండల అధ్యక్షులు కోవూరు వెంకీ,మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ బాషి, నీటి సంఘ డైరెక్టర్ల నక్క రమణయ్య, అంబటి విజయ్ కుమార్, యూనిట్ కన్వీనర్ నాయబ్, కోకన్వీనర్ మన్నెం సుకుమార్, షేక్ నవాజ్, గ్రామ ప్రధాన కార్యదర్శి దుంపలకిరణ్, బూత్ కన్వీనర్లు దుంపలబాబు, జనేష్, కోకన్వీనర్ షాజహాన్, షేక్‌రహీం, చింతాప్రభాస్ ప్రజలు పాల్గొన్నారు.

## అమృతధారకు కరెంటు కోత..!

**: బిల్లులు చెల్లించక మూతపడిన వాటర్ ప్లాంట్ : తాగునీటి కోసం గ్రామస్తుల కష్టాలు**




**విడవలూరు,మే 20 ప్రభాతవార్త :** మండల కేంద్ర ప్రజల దాహార్తిని ఏడేళ్లుగా తీరుస్తున్న 'విపిఆర్ ఫౌండేషన్ అమృత ధార' వాటర్ ప్లాంట్ ప్రస్తుతం మూతప డటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ బిల్లుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ శాఖ అధికా రులు ప్లాంట్కు కరెంటు సరఫరా నిలిపివేసి తాళం వేయడంతో తాగునీటి సరఫరా పూర్తిగా ఆగిపోయింది. ప్రతిరోజూ వందలాది కుటుంబాలు ఈ ప్లాంట్పై ఆధారపడుతుండగా, ఒక్కసారిగా సేవలు నిలిచిపోవడంతో ప్రజలు తాగునీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో ప్లాంట్ మూత పడటంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మైళ్ల దూరం వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్లాంట్ నిర్వహణపై కూడా గ్రామస్తులు అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్ ద్వారా వచ్చే ఆదాయం ఏమైందో, విద్యుత్ బిల్లులు ఎందుకు చెల్లిం చలేదో నిర్వాహకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు అవసరమైన తాగునీటి సేవను నిరక్ష్యం చేయడం బాధ్యతారాహిత్యమని మండిపడుతున్నారు. ఏడేళ్లుగా ఎలాంటి ఆటంకం లేకుండా నీరు అందింది. ఇప్పుడు అకస్మాత్తుగా ప్లాంట్ మూతపడటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు వెంటనే స్పందించి ప్లాంట్ను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి" అని గ్రామస్తులు కోరుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకుని విద్యుత్ బకాయిల సమస్యను పరిష్కరించి, 'అమృతధార' వాటర్ ప్లాంట్ను పునరుద్ధరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్వచ్ఛగ్రామాలకు ప్రజలు సహకరించాలి



**కోవూరు, మే20 ప్రభాతవార్త :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా పూర్తిగా మారేందుకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో బుధవారం జరుగుతున్న స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామాలు పూర్తిస్థాయిలో మారేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా మీ ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడి చెత్తా పొడి చెత్త రూపంలో వేరువేరుగా అందించాలన్నారు. అదేవిధంగా పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి సలీమ్‌కు పలు సూచనలు చేశారు.

## జనగణనకు ప్రజలు సహకరించాలి



**కోవూరు, మే20 ప్రభాతవార్త :** ఈ నెల 1వ తేది నుంచి జనగణన కోసం ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహించారని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో దాదాపు జనగణన పూర్తి కావచ్చిందని, ఇంకామండంలోని ఏ గ్రామంలోనైనా ఎన్యుమరేటర్లు ఇళ్లకు రాకుండా ఉంటే వెంటనే తమ వివరాలనుకోవూరు ఏఎ స్‌వో రామ్మోహన్‌కు 9440334095కు సమాచారం ఇవ్వాలన్నారు. వెంటనే ఆ యా ప్రాంతాలకు సంబంధించిన ఎన్యుమరేటర్లను పంపి జనగణన కార్యక్రమాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల31లోగా జనగణన కార్యక్రమం నూరుశాతం పూర్తవుతుందన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**కోవూరు, మే20 ప్రభాతవార్త :** మండలం పడుగుపాడు పరిధిలోని ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్ వద్ద బుధవారం రాష్ట్ర నేషనల్ మజ్దూర్ యూనియన్ పిలుపు మేరకు వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న కా ర్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జోనల్ నాన్ ఆపరేషన్ కార్యదర్శి ఎల్లయ్య, అధ్యక్షుడు సాజుద్దీన్‌లు మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ ఉద్యోగుల ద్వారానే నడిపించాలన్నారు. స్త్రీశక్తి బస్సుల విధానాన్ని నిలుపుదల చేయాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాత విధానంలోనే ఉద్యోగులకు వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర నేషనల్ మజ్దూర్‌యూనియన్ కమిటీ తెలిపిన సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెచేయడానికి సిద్ధమన్నారు. యూనియన్ నేతలు సుధాకర్‌రావు, భాస్కర్‌రావు, దయాకర్, షరీఫ్, ఎన్. రెడ్డి ఉన్నారు.

## స్వచ్ఛరథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే20 ప్రభాతవార్త** :కోవూరు మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్లాస్టిక్ చెత్తవంటి వాటిని సేకరించేందుకు మండలంలో స్వచ్ఛ రథం తిరుగుతుందని, దీనిని ఆయా గ్రామాల ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలో తిరుగుతున్న స్వచ్ఛ రథాన్ని ఆయన పరిశీలించి స్వచ్ఛ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఇంటి దగ్గరకు వచ్చే ఈ స్వచ్ఛ రథానికి పొడి చెత్త ఇచ్చి దానికి ఉపయోగపడే ఇంటి సరుకులు తీసుకోవాలన్నారు. తద్వారా గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని గ్రామస్తులు ఉపయోగించుకుని కోవూరు మండలాన్ని స్వచ్ఛ మండలంగా మారేందుకు సహకరించాలన్నారు.

# మృత్యుపాశంలా మారిన మురుగు కాలువ !

**: హెచ్చరిక బోర్డులు లేవు.. రక్షణ గోడ ఊసే లేదు!**

**: నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు**



**కొడవలూరు, మే 20 ప్రభాత వార్త:**అజాగ్రత్తగా అడుగు వేస్తే అంతే సంగతులు.. ఏమరపా టుగా ప్రయాణిస్తే మురుగు కాలువే గమ్యస్థానం! మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆకాలువ ఇప్పుడు ప్రయాణి కులకు, స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. పెట్రోల్ బంకుకు సరిగ్గాఎదురుగా, నిత్యం వందలా దివాహనాలు రాకపోకలు సాగించే ప్రాంతంలో ఈ ప్రమాదకర కాలువ దర్శన మిస్తోంది. చుట్టుపక్కల ఎటువంటి రక్షణ గోడ కానీ, కనీసం హెచ్చరిక బోర్డులుకానీ లేకపోవడంతో ఎప్పుడు ఏంజరుగుతుందోనన్న భయాందోళనలు వ్యక్తమవుతు న్నాయి.

**: చీకటి పడితే చిక్కులే..** పగటిపూట పరిస్థితి ఎలా ఉన్నా, రాత్రి వేళల్లో ఈ ప్రాంతం మృత్యుకూపంగా మారుతోంది. వీధిదీపాలు సక్రమంగా వెలగకపోవడం, ఎదురుగా వచ్చే భారీవాహనాల వెలుతురు (హెడ లైట్స్) వల్ల రోడ్డు పక్కన ఉన్న కాలువ కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు ఆడుకుంటూ అటువైపు వెళ్తుండటంతో తల్లిదండ్రులు వణికిపోతున్నారు. భారీ వాహనాలు వెళ్లే సమయంలో ద్విచక్ర వాహనదారులు పక్కకు వెళ్లాల్సి వస్తే, నేరుగా కాలువలో పడే పరిస్థితి నెలకొంది.

**: పట్టింపు లేని పంచాయతీ అధికారులు** ప్రతిరోజూ వేలాది మంది జనం, వందలాది వాహనాలు కళ్లముందే తిరుగుతున్నా.. పంచాయతీ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కనీసం "ప్రమాదం.. జాగ్రత్త" అనే హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

**: స్థానిక నాయకులు చొరవ ఏదీ?** మండల కేంద్రంలోనే ఇంతటి ప్రమాదకర పరిస్థితి ఉన్నా స్థానిక నాయకులు, పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే ఆ కాలువ చుట్టూ రక్షణ గోడ నిర్మించాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## సీఎంచే ప్రశంసలు అందుకున్న జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిణి సుజాతకు పలువురు సన్మానం



**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సంతపేట నందు నిన్నటి రోజు తుమ్మలపెంట గ్రామం నందు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సభలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఐవీఆర్ఎస్ పద్ధతి ద్వారా సేకరించిన డేటాని అనుసరించి 76.2శాతం మంచి పర్ఫా మెన్స్ కనపరిచి ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా సంతృప్తికర రీతిలో ఆరోగ్య సేవలు అందిస్తున్న సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాతని అభినందించిన సందర్భంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పరిధిలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేస్తూ రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రిచే ప్రశంసింపబడిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాతని ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు ఘనంగా సత్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాతకి మహిళా ఉద్యోగులు స్వీట్స్ తినిపించడం జరిగింది. ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర బకాయిల విషయంలో సకాలంలో అదేటట్లు మంచిగా మానిటరింగ్ చేస్తున్నారని, అదే విధంగా విధి నిర్వహణలో చనిపోయిన వైద్య శాఖ ఉద్యోగుల కారణ్య నియమకాల్లో జరుగుతున్న జాప్యాన్ని కూడా పరిశీలించి త్వరగా పోస్టింగ్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏపీ హంస నెల్లూరు సిటీ అధ్యక్షులు ఎండీ గౌస్ భాషా కుమారుని వివాహ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఏపీ హంస జిల్లా పబ్లిసిటీ సెక్రటరీ మజార్, జిల్లా ఉపాధ్య క్షులు మురళీకృష్ణ, నాగరాజు, సిటీ సెక్రటరీ మంజరి, రూరల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ కాంతమ్మ, సిటీ వైస్ ప్రెసిడెంట్ వెంకట్, ఉదయ్ కిరణ్, ఆత్మకూరు తాలూకా సెక్రటరీ వి.జ్యోతి, ఫకీరయ్య, సీసీ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బాలినేని విమర్శిస్తే ఉపేక్షించబోము

**-జడబాల నాగేంద్రపై జనసేన నేతల మండిపాటు**



**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త-విద్య** తమ పార్టీ నాయకులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పై అవాక్కులు చెవాక్కులు పేలితే ఉపేక్షించేది లేదని జనసేన కోర్ కమిటి సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతు బాలినేని శ్రీని వాసరెడ్డిపై జడబాల నాగేంద్ర చేసిన వాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బలమైన నేత బాలినేని జనసేనలో చేరటం వలన నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో పార్టీ మరింత బలోపేతమైందన్నారు. ఇతర పార్టీలకు చెందిన నాయకులు కూడా బాలినేని బాటలో జనసేనలో చేరుతున్నారన్నారు. ఈబలోపేతాన్ని చూసి ఓర్వలేని నాయకులువారికి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదని దుయ్యబట్టారు. బాలినేనిపై అవా క్కులు పేలితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇప్పట్టికైనా జడబాల లాంటి వాళ్ల నోరు అదుపులో పెట్టు కుని మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్, నాయకులు చిట్టమూరు ప్రవీణ్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యను క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యం



**కావలి, మే 20 ప్రభాతవార్త :** విద్యను క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముం దుకు వెళ్ళడం జరుగుతుందని నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు సిద్దు తెలిపారు .కావలి నియోజకవర్గంలో సిద్దు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన వి ద్యార్థులకు సైకిళ్ళను అందజేయాలనే సంక ల్పంతో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ పంపిణీ కార్యక్రమం మొట్టమొదటగా రూరల్ మండలం గౌరవరం గ్రామంలో నిర్వహించారు. గౌరవం పాఠశాలలోని విద్యార్థి కళ్యాణ్‌కు సైకిల్‌ను అందజేశారు. ఈసందర్భంబగా సిద్దు మాట్లాడూతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశాయాలకు అనుగుణంగా జనసేన పార్టీ ఎల్లప్పుడూ విద్య, క్రీడలు, యువత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందన్నారు. నియోజకవర్గంలోని 36 ప్రభుత్వపాఠశాలల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు దశల వారీగా సైకిళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జనసేన రూరల్ మండల అధ్యక్షులు తిరుపతిస్వామి, సీనియర్ నాయకులు సురేంద్ర నాయుడు, నాయబ్, బాబీ, ప్రవీన్, వాహిద్, హరిబాబు, గణేస్, ప్రవీన్, మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం




**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలోని నెల్లూరు బ్లడ్ బ్యాంక్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్ తన నిత్య రక్తదాన కార్యక్రమంలో భాగంగా 57వ సారి రక్తదానం చేశారు. ఈ సంవత్సరానికి ఇది రెండవ సారి .మాట్లాడుతూ'నా దగ్గరేముంది ఇవ్వడానికి? అని మాత్రం అనకండి. మీలోనే ఓ అమృతభాండం ఉంది. మీరు దానం చేసే ప్రతి రక్త బిందువూ ప్రాణాపాయంలో ఉన్నవారికి ఆత్మబంధువు అని రోడ్డు ప్రమాదం ,రక్తం కావాలి! ప్రసూతి గండం, రక్తం ఎక్కించాలి ! శస్త్ర చికిత్స,రక్తం సేకరించాలి !! రక్తదానంపై ఉన్న అపోహలు వల్ల చాల మంది యువత రక్తదానం చేయడంలో వెనకడుగు వేస్తున్నారని రక్తదానం చేస్తే ఇన్ఫెక్షన్లు వస్తాయని చాలా మంది భయపడుతుంటారు. కానీ కానీ రక్తదానం చేయడంలో ఎటువంటి ఇన్ఫెక్షన్స్ రావు అని అపోహలు వేడాలన్నారు .రక్తదానం చేయడం వల్ల రక్తదాత ఆరోగ్యానికి సైతం మేలు కలుగుతుంది అనిరక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుందన్నారు . ఇది సాటిలేనిసంతృప్తిని ఇస్తుంది అనిరక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది అని తరచూ రక్తదానం చేయడం వలన శరీరంలో ఉత్పత్తయ్యే ఐరన్ శాతం పూర్తి నియంత్రణలో ఉండటమే దానికి కారణం అన్నారు .రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాన్ని తగ్గిస్తుంది అనిరక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు అనిచెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది అని రక్తపోటు నియంత్రణలో ఉండి శరీరం దృఢంగా ఉంటుంది అని తెలిపారు .బ్లడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ బయ్య ప్రసాద్ , బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరప్రసాద్ , ట్రెజరర్ సురేష్ జైన్ , విఘ్నేశ్వర ఫిజియోథెరపీ క్లినిక్ నవీన్ పాల్గొన్నారు.